ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 03 సంచిక -103 పేజీలు - 04 వెల - 04/- బుధవారం 29 ఏప్రిల్ 2026

# డేటా కేరాఫ్‌గా ఆంధ్ర



## గూగుల్ తో మారనున్న విశాఖ ముఖచిత్రం

గూగుల్ ..ఎపికి గేమ్ ఛేంజర్

దేశానికి ఎపి డేటా గేట్‌వేగా నిలుస్తుంది

2028 నాటికి గూగుల్ సెంటర్ పూర్తి

ఎంఓయూలతోనే కాదు..వాటిని ముందుకు తీసుకెళ్తున్నాం


గూగుల్ సెంటర్‌కు శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, ఏప్రిల్ 28 ఆంధ్ర ప్రగతి**

గూగుల్ రాక.. విశాఖకే కాదు.. ఏపీకి ఒక గేమ్ ఛేంజర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీ చరిత్రలో మరచిపోలేని రోజు ఇదన్నారు. భారతదేశానికి ఏపీ..అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుంది. విశాఖలోని తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం**మిగతా 2లో...**

## సరికొత్త చరిత్రకు నాంది పలికాం

### గూగుల్ సెటంర్ కార్యక్రమంలో లోకేశ్



డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో ప్రయోజనాలు చూపిస్తున్నామని పేర్కొన్నారు. మంగళవారం తర్లువాడలో రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు సీఎం చంద్రబాబు భూమిపూజ**మిగతా 2లో...**

## నేడు పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు

### రెండోదశలో 142 స్థానాలకు పోలింగ్

ఓటరు చేతిలో 1,448 మంది అభ్యర్థుల భవితవ్యం

మే 4న తుది ఫలితాలు



**కోల్‌కతా : ఏప్రిల్ 28 ఆంధ్ర ప్రగతి**

పశ్చిమబెంగాల్‌లో బుధవారం రెండోదశ పోలింగ్ జరగనున్నది. ఏడు జిల్లాల పరిధిలోని 142 నియోజకవర్గాల్లో ఉన్న సుమారు 3.21 కోట్ల మంది ఓటర్లు 1,448 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మే 4న జరుగుతుంది. మొదటి దశ పోలింగ్‌లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదై రికార్డు సృష్టించింది.**మిగతా 2లో...**

## తెలంగాణ పోలీస్ సారథి సీవీ ఆనంద్

నూతన డీజీపీగా నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

30న ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డి ఉద్యోగ విరమణ

అదే రోజు లేదా మే1న ఆనంద్ బాధ్యతల స్వీకరణ!



**హైదరాబాద్‌ఏప్రిల్ 28 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ విభాగానికి కొత్త డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం జీఓ ఆర్టీ నం.553 జారీ చేసింది. ప్రస్తుతం హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా**మిగతా 2లో...**

## ఇంధన భయం..

ధరలు పెరుగుతాయనే ఆందోళన, కొరత భయాలు..

పెట్రోల్ బంకుల వద్ద కిలోమీటర్ల క్యూ

వివిధ రాష్ట్రాల్లోని ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయనే ఆందోళన

పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు

సైబరాబాద్ పోలీస్ పెట్రోల్ బంకు వద్ద బారులు తీరిన కార్లు

**హైదరాబాద్ ఏప్రిల్ 28 ఆంధ్ర ప్రగతి**

వివిధ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తవుతుండటంతో ఇంధన ధరలు పెరుగుతాయనే ఆందోళనతో పాటు పెట్రోల్, డీజిల్ కొరత భయాలతో హైదరాబాద్ నగరంలో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద వరుస **2లో...**



## 70 నిముషాల్లోనే ప్రయాణం

### అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్

### చంద్రబాబు విజినరీ లీడర్ -కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

**విశాఖపట్నం,ఏప్రిల్ 28 ఆంధ్ర ప్రగతి**

చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అమరావతి – హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చున్నారు.**మిగతా 2లో...**



## జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్

విశాఖలో రైల్వే జోన్ తాత్కాలిక కార్యాలయాన్ని సందర్శించిన చంద్రబాబు, అశ్వినీ వైష్ణవ్

ఏపీలో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులతో సమీక్ష

2026 జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని విజ్ఞప్తి

కొత్త జోన్‌లో అరకు-కొత్తవలస, కర్నూలు-డోన్ సెక్షన్లను విలీనం చేయాలని సూచన



## ఇరాన్ శాంతి ప్రతిపాదనలకు రష్యా మధ్యవర్తిత్వం



చర్చలపై ఇరాన్ సమాలోచనలు

అగమ్యగోచరంగా అమెరికా పరిస్థితి

ముందుకెళ్తే చైనా..వెనక్కొస్తే ఇరాన్

యుద్ధంలో ఇరుక్కున్న ట్రంప్

ఒపెక్, ఒపెక్ ప్లస్‌కు యూఏఈ గుడ్‌బై

**టెహ్రాన్/వాషింగ్టన్ : ఏప్రిల్ 28 ఆంధ్ర ప్రగతి**

రష్యా అందిస్తున్న మద్దతుకు, సంఘీభావానికి ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కృతజ్ఞతలు తెలిపారు. అరాగ్చీ సోమవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమైన విషయం తెలిసిందే. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను నివారించే విషయంలో **మిగతా 2లో...**

## భావితరాల కోసమే ఫ్యూచర్ సిటీ

మరో సింగపూర్‌ను సృష్టిస్తాం..

ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తాం

నిరుద్యోగ యువతకు

ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం

ఫ్యూచర్‌సిటీలో కలపమని సమీప గ్రామాల నుంచి వినతులు వస్తున్నాయి

పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి

20మంది మావోయిస్టులకు టూరిస్ట్‌గైడ్‌లుగా నియామకపత్రాలు



**కందుకూరు ఏప్రిల్ 28 ఆంధ్ర ప్రగతి**

భవిష్యత్ తరాల కోసమే ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. దీన్ని మరో సింగపూర్‌గా తీర్చి దిద్ది, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను అమలు చేస్తుందని స్పష్టంచేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూ పరిధిలో ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ భవనానికి **మిగతా 2లో...**

# డేటా కేరాఫ్‌గా ఆంధ్ర




,మొదటిపేజీ తరువాయి

గూగుల్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ ఏఐ డేటా సెంటర్.. ఏపీ టెక్నాలజీతోపాటు దేశానికే గ్రోత్ ఇంజిన్‌గా మారుతుందన్నారు. టెక్నాలజీ హబ్‌కు భవిష్యత్‌లో తుర్లవాడ పేరు మార్మోగుతుందన్నారు. టెక్నాలజీలో ఏపీ సగర్వంగా తలెత్తుకొని నిలబడుతుంది. కొత్త ఆవిష్కరణలకు ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ స్వాగతం పలుకుతుంది. ఏఐ డేటా సెంటర్ ఒక గిగావాట్ సామర్థ్యంతో పని చేస్తుంది. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్.. ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోంది. ప్రముఖ సంస్థలు విశాఖలో పెట్టుబడులకు రావడం శుభపరిణామం. గూగుల్ ఆవిష్కరణలు.. ఏపీ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రెండూ కలుస్తున్నాయి. ఓడరేవుల వంటి రంగాల్లో పని చేస్తున్న ప్రతిష్ఠాత్మక సంస్థ అదానీ.. ప్రజలకు కమ్యూనికేషన్‌తో అనుసంధానం చేస్తున్న మరో సంస్థ ఎయిర్‌టెల్.. ఈ మూడు సంస్థలు ఎప్పుడూ నూతన ఆలోచనలు చేస్తుంటాయన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణం పూర్తి కావాలి. రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు సహకరిస్తాం. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తాం. భవిష్యత్‌లో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా మారుతుంది. వ్యాపార నిర్వహణ ఖర్చు.. మిగిలిన నగరాలకంటే చాలా తక్కువగా ఉంటుంది. జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వేజోన్ ప్రారంభమవుతుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పారు. ఎంవోయూలకే పరిమితం కాదు.. ముందుకు ఎలా తీసుకెళ్లాలో చూపిస్తున్నాం. పెట్టుబడులు, ఒప్పందాలే కాదు.. ప్రారంభంలోనూ ముందున్నాం అని చంద్రబాబు అన్నారు. అలాగే విశాఖకు గూగుల్ రాక ఉత్తరాంధ్రకే గర్వకారణమని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటవుతోందని తెలిపారు. విశాఖను గూగుల్ ఎంపిక చేసుకోవడం ఏపీకి గర్వకారణమని వ్యాఖ్యానించారు. గూగుల్, ఎయిర్‌టెల్ రెండూ కీలక సంస్థలని వెల్లడించారు. సెప్టెంబర్ 2028 నాటికి గూగుల్ డేటా సెంటర్ పూర్తవుతుందని స్పష్టం చేశారు. అతి త్వరలో అన్నిరంగాల్లో ఏఐ సేవలు వస్తాయని వివరించారు. 60 రోజుల్లో అనకాపల్లి, విశాఖపట్నానికి గోదావరి నీళ్లు వస్తాయని చెప్పుకొచ్చారు. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖకు అద్భుతమైన కనెక్టివిటీ ఉందని తెలిపారు. 2028 చివరినాటికి ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ తొలిదశ పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏఐ సిటీగా విశాఖ ఉంటుందని.. తెలిపారు. టెక్నాలజీలో దేశానికే గేట్‌వేగా ఆంధ్రప్రదేశ్ ఉందని వెల్లడించారు. పెట్టుబడిదారులే ఏపీకి భాగస్వాములని చెప్పారు. ఒప్పందాలే కాదని.. గ్రౌండింగ్ కూడా తమదే బాధ్యత అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఏఐ యుగంలో గూగుల్ డేటా సెంటర్ కీలకం

### గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఆంధ్రప్రదేశ్ పరుగులు

### గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే

: ఆనందపురం మండలం తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన జరిగింది. మంగళవారం ఉదయం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూమి పూజ చేశారు. వన్ గిగా వాట్ సామర్థ్యంతో రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో మెగా డేటా సెంటర్‌ను గూగుల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. డేటా సెంటర్‌కు తర్లువాడ, అడవివరం, రాంబిల్లిలో మొత్తం 600 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. అన్ని రకాల అనుమతులను సర్కార్ క్లియర్ చేసింది. ఈ సందర్భంగా గూగుల్ క్లౌడ్, గ్లోబల్ ఇన్‌ఫ్రా వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే మాట్లాడుతూ... గూగుల్ ఇండియా ఏఐ హబ్‌కు ఇవాళ చేసిన శంకుస్థాపన 2047 వికసిత్ భారత్‌కు ఓ పునాదిరాయి లాంటిదన్నారు. ఏఐ యుగంలో విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఈ డేటా సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భారత డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లోనూ ఈ డేటా సెంటర్ అత్యంత ముఖ్యమైనదని చెప్పుకొచ్చారు. గ్లోబల్ ఏఐ ఎకానమీ దిశగా ఇప్పుడు విశాఖ, ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోందని అన్నారు. ఇంటర్నేషనల్ సబ్ సీ గేట్ వేగా ఉన్న ముంబై, చెన్నైలతో పాటు విశాఖ కూడా కీలకంగా మారిందని వెల్లడించారు. కొత్త ఫైబర్ ఆప్టిక్ లైన్లు ఇతర ప్రాంతాలతో విశాఖను అనుసంధానం చేస్తాయని బికాస్ కోలే తెలిపారు. సముద్ర గర్భ లైన్లతో సంప్రదాయ నౌకాయాన మార్గాలు ఇక డిజిటల్ ట్రేడ్ రూట్లుగా మారతాయన్నారు. అదానీ కనెక్స్, ఎయిర్ టెల్ నెక్స్ట్రాలు ఈ డేటా సెంటర్ ఏర్పాటులో భాగస్వామ్యం వహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇండస్ట్రియల్ కారిడార్‌గా ఎదుగుతున్న ఈ ప్రాంతానికి టెక్ ఫ్యూచర్‌ను అందించేలా ఈ డేటా సెంటర్ ఉంటుందని చెప్పారు. స్థానిక యువతకు ఉద్యోగ భద్రత, ఇంధన భద్రత, నీటి వినియోగం లాంటి అంశాలతో స్థానిక భాగస్వామ్యంతో ముందుకు అడుగులు వేస్తామన్నారు. యువతకు భవితను అందించేలా వారికి అడ్వాన్స్‌డ్ క్లౌడ్, ఏఐలో శిక్షణ కార్యక్రమాలను గూగుల్ నిర్వహిస్తుందని తెలిపారు. 10 వేల మందికిపైగా మహిళలకు మైక్రో ఎంటర్‌ప్రైజ్‌గా మారేందుకు సహకారం అందిస్తుందని అన్నారు. న్యూ ట్రాన్స్ మిషన్ లైన్లు, ఎనర్జీ స్టోరేజి సిస్టమ్స్ లాంటివి ఈ ప్రాంతానికి ఇంధన భద్రతను కల్పిస్తాయన్నారు. విశాఖలోని వివిధ నివాస ప్రాంతాలు, పర్యావరణ పరిరక్షణతో పాటు ఈ ప్రాంతానికి ఆర్థిక స్థిరత్వం కల్పించేలా ఈ డేటా సెంటర్ నిర్మితం అవుతుందని బికాస్ కోలే వెల్లడించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్ వర్మ, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు లోకేశ్, అనిత, బాల వీరాంజనేయ స్వామి, సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎంపీలు, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సరికొత్త చరిత్రకు నాంది పలికాం

చేశారు. ఈ కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ సంస్థ ప్రతినిధులు, కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ, హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ డేటా సెంటర్‌కు తర్లువాడ, రాంబిల్లి, అడవివరంలో 600 ఎకరాలను ఏపీ సర్కార్ కేటాయించింది. ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రి లోకేశ్ మాట్లాడారు. విశాఖ అంటే గూగుల్ అని మంత్రి లోకేశ్ వ్యాఖ్యానించారు. ఇప్పటివరకు ఒకలెక్క. ఇక నుంచి మరో లెక్క అని చెప్పుకొచ్చారు. ఇవాళ్టి నుంచి విశాఖ ముఖచిత్రం మారబోతోందని తెలిపారు. సరికొత్త చరిత్రకు ఇవాళ పునాదిగా మారిందని వెల్లడించారు. ఇకపై డేటా ఏఐ హబ్‌గా విశాఖపట్నం మారుతోందని వివరించారు. పెట్టుబడులతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందని ఉద్ఘాటించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లు ఏపీలో విధ్వంస పాలన చూశామని విమర్శించారు. గూగుల్ ప్రాజెక్టు తెచ్చిందెవరని గూగుల్‌ని అడిగితే చంద్రబాబు పేరే చెబుతోందని అన్నారు. వైసీపీ పాలనలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు భయపడ్డారని ఆరోపించారు. తమది గూగుల్.. వైసీపీది గొడ్డలి.. బోత్ ఆర్ నాట్ సేమ్ అని చెప్పుకొచ్చారు. నమో అంటే నాయుడు.. మోదీ అని మంత్రి లోకేశ్ అభివర్ణించారు.

# 70 నిముషాల్లోనే ప్రయాణం

మొదటిపేజీ తరువాయి

చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

గతంలో చంద్రబాబు సైబరాబాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్రమంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోటిఫై చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

# నేడు పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఎన్నికల సంఘం(ఈసీ) విస్తృతమైన భద్రతా ఏర్పాట్లను చేపట్టింది. ఏడు జిల్లాల్లో కలిపి 2,321 కంపెనీల కేంద్ర బలగాలను మోహరించి ంది. కోల్‌కతాలో బలగాల మోహరింపు అధికంగా ఉంది. ఇక్కడ 273 కంపెనీల బలగాలు మోహరించాయి. మొత్తం 142 మంది సాధారణ పరిశీలకులు, 95 మంది పోలీసు పరిశీలకులు, 100 మంది వ్యయ పరిశీలకులను నియమించారు.

ఓటర్ల పరంగా చూస్తే..

రెండో విడతలో భాగంగా మొత్తం 3.21 కోట్ల మంది ఓటర్లలో.. 1.64 కోట్ల మంది పురుషులు, 1.57 కోట్ల మంది స్త్రీలు, 792 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. భౌగోళిక విస్తీర్ణం పరంగా ఎన్నికలకు వెళ్తున్న నియోజకవర్గాల్లో అత్యంత చిన్నది కోల్‌కతాలోని జోరాసంకో కాగా, అత్యంత పెద్దది నదియాలోని కళ్యాణి. ఓటర్ల సంఖ్య పరంగా అత్యంత చిన్న నియోజకవర్గం భాట్‌పారా (1,17,195 మంది ఓటర్లు) కాగా, అత్యంత పెద్దది చుంచురా (2,75,715 మంది ఓటర్లు). రెండవ దశలో ఎన్నికలకు వెళ్తున్న 142 స్థానాలు ఏడు జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఇందులో ఉత్తర 24 పరగణాలు (33 స్థానాలు), దక్షిణ 24 పరగణాలు (31), నదియా (17), హౌరా (16) కోల్‌కతా (11), హుగ్లీ (18), పుర్బా బర్ధమాన్ (16)లు ఉన్నాయి.

# జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్

దక్షిణ కోస్తా రైల్వే జోన్ (ఎస్ సీఓఆర్) కార్యకలాపాలను ఈ ఏడాది జూన్ 1వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళవారం నాడు విశాఖపట్నంలోని వీఎంఆర్డీఏ కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రైల్వే జోన్ కార్యాలయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి ఆయన సందర్శించారు.

అనంతరం ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రితో కలిసి దక్షిణ మధ్య, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే జోన్ల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కొత్త జోన్ కార్యకలాపాలు, ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. కొత్తగా ఏర్పాటవుతున్న జోన్‌లో కొన్ని పాలనాపరమైన మార్పులు చేయాలని, మరికొన్ని సెక్షన్లను విలీనం చేయాలని కోరారు. ముఖ్యంగా ఏపీ రాష్ట్ర పరిధిలోని అరకు – కొత్తవలస, కర్నూలు – డోన్ సెక్షన్లను కొత్త జోన్‌లో కలపడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందని వివరించారు. రాష్ట్రంలో రైల్ రూట్ డెన్సిటీ తక్కువగా ఉండటం వల్ల ఏపీని లాజిస్టిక్స్ హబ్‌గా మార్చాలన్న లక్ష్యానికి ఇబ్బంది కలుగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పోర్టుల పరిధిలో ఉన్న ఇతర రాష్ట్రాల హింటర్ ల్యాండ్‌ను రైల్వే మార్గాల ద్వారా కనెక్ట్ చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు.

# ఇంధన భయం..

మొదటిపేజీ తరువాయి

కడుతున్నారు. నిన్న, నేడు నగరవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద కిలోమీటర్ల కొద్దీ క్యూ కనిపించింది. నిల్వలు తగ్గిపోవడం లేదా విపరీతమైన డిమాండ్ కారణంగా పలు పెట్రోల్ బంకులను తాత్కాలికంగా మూసివేశారు.పలు పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ప్రధానంగా డీజిల్ దొరకడం లేదు. దీనితో ఇంధనం దొరికే బంకుల్లో రద్దీ పెరుగుతోంది. వాహనదారులు సైబరాబాద్ పోలీస్ పెట్రోల్ బంకు వద్దకు బారులు తీరారు. ఈ బంకు వద్ద దాదాపు రెండు కిలోమీటర్ల మేర కార్లు వరుస కట్టాయి.

# ఇరాన్ శాంతి ప్రతిపాదనలకు రష్యా మధ్యవర్తిత్వం

మొదటిపేజీ తరువాయి

మధ్యవర్తిత్వం వహించేందుకు రష్యా సానుకూలత వ్యక్తం చేసిందని సమాచారం.

చర్చలను తిరిగి ప్రారంభించాలన్న అమెరికా అభ్యర్థనను ఇరాన్ పరిశీలిస్తోందని అరాగ్చీ తెలిపారు. తొలి విడత చర్చలు విఫలం కావడానికి అమెరికాయే కారణమని ఆయన ఆరోపించారు. ఇరాన్‌కు చెందిన రెండు చమురు నౌకలు మెజెస్టిక్ ఎక్స్, తిఫానీలను అమెరికా స్వాధీనం చేసుకోవడంపై టెహ్రాన్ విదేశాంగ శాఖ మండిపడింది. ఈ చర్య సముద్ర దోపిడీని చట్టబద్ధం చేస్తోందని ధ్వజమెత్తింది. ఇదిలావుండగా యుద్ధానికి ముగింపు పలికేందుకు, హార్ముజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్ అందజేసిన తాజా శాంతి ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జాతీయ భద్రతా బృందం సమీక్షిస్తోంది. చర్చలలో తమ అణు కార్యక్రమాన్ని ప్రస్తావించవద్దని, దానిపై తర్వాత చర్చిద్దామని ఇరాన్ సూచించింది. అయితే ఇరాన్ ప్రతిపాదనలపై ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేశారని, వాటిని ఆయన ఆమోదించబోరని అమెరికా మీడియాలో వార్తలు వచ్చాయి. హార్ముజ్ జలసంధిని తక్షణమే, ఎలాంటి ఆటంకాలు లేకుండా తెరవాలంటూ పలు దేశాలు కోరుతున్నాయి. బావీఎరైన్ నేతృత్వంలో ఆయా దేశాలు ఈ మేరకు ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

**దిగ్బంధాన్ని తప్పించుకొని హార్ముజ్‌ను దాటుతున్న నౌకలు**

హార్ముజ్ జలసంధిని అమెరికా నౌకాదళం దిగ్బంధించినప్పటికీ అనేక చమురు నౌకలు దానిని దాటుకొని ప్రయాణం సాగిస్తున్నాయి. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌కు తూర్పు వైపున మోహరించిన అమెరికా దళాలు నౌకల రాకపోకలను నియంత్రిస్తూ, ఆంక్షలను అమలు చేస్తున్నాయి. అయితే ఇరాన్‌కు చెందిన ఖర్గ్ దీవి నుంచి నేరుగా ముంబయికి చేరుకునే మార్గం ఒకటుందని పరిశీలకులు తెలిపారు.

ఇటీవలే దేశ్ గరిమ అనే భారత నౌక జలసంధిని దాటింది. జగ్ అర్నవ్, సన్మర్ హెరాల్డ్ నౌకలపై ఇరాన్ సేనలు కాల్పులు జరిపిన రోజే దేశ్ గరిమ నౌక హార్ముజ్‌ను దాటేసింది. అది గత బుధవారం ముంబయికి చేరుకుంది. ఖతార్‌లోని రాస్ లాఫన్ నుంచి బయలుదేరిన ఈ నౌకలో 97 వేల మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉంది. ఒక్క దేశ్ గరిమ మాత్రమే కాదుఈ నెల 13న అమెరికా దిగ్బంధం అమలులోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకూ 30కి పైగా నౌకలు హార్ముజ్‌ను దాటాయి. వివిధ దేశాలకు చెందిన నౌకలు ఇరాన్ నుంచి ముంబయి వైపు వస్తున్నాయని వార్తలు అందుతున్నాయి. అయితే ఈ సమాచారాన్ని భారత్, టెహ్రాన్ అధికారులు ఇంకా ధృవీకరించలేదు.ఇప్పటి వరకూ 34 నౌకలు అమెరికా దిగ్బంధాన్ని దాటుకొని బయటికి వచ్చాయని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక తెలిపింది. హార్ముజ్ నుంచి బయటికి వచ్చిన నౌకలు పర్షియన్ గల్ఫ్‌లో ప్రవేశిస్తున్నాయని చెప్పింది. కాగా ప్రస్తుతం హార్ముజ్‌లో ఇంకా 14 భారత నౌకలు ఉన్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

# భావితరాల కోసమే ఫ్యూచర్ సిటీ

మొదటిపేజీ తరువాయి

మంగళవారం మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌రాబు, జూపల్లి కృష్ణారావుతో కలిసి సీఎం శంకుస్థాపన చేశారు. మల్కాజిగిరి ఆక్టోపస్ భవనం, డీసీపీ భవనం, గచ్చిబౌలిలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ భవనాలకూ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీఎం మాట్లాడారు. తమ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ప్రజా పాలనకు కృషి చేస్తోందన్నారు. గ్రామాలను ఫ్యూచర్ సిటీలో చేర్చాలని వినతులు వస్తున్నాయని తెలిపారు. ఫ్యూచర్ సిటీ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల సర్పంచులు గ్రామసభలు నిర్వహించి, గ్రామసభ పత్రాలను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి అందజేయాలని సూచించారు. అనంతరం ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ప్రపంచంలోనే ఉన్నతంగా ఉండాలనే లక్ష్యంతో ఫ్యూచర్ సిటీలో పోలీస్ కమిషరేట్ భవనం నిర్మిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.

**అభివృద్ధి పనుల్లో పరుగు**

60 ఎకరాల్లో స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులు పూర్తవుతున్నాయనీ, రెండు నెలల్లో స్కిల్ భవనాన్ని ప్రారంభోత్సవం చేస్తామన్నారు. దేశంలోనే ఎక్కడా లేని 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామన్నారు. రైతులకు నష్టం కాకుండా గిట్టుబాటు ధర వచ్చేటట్టు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అన్ని శాఖల అధికారులు సామాన్య ప్రజల పట్ల మానవీయ కోణంలో ఆలోచించి, తమ దగ్గరకు వచ్చిన వారి సమస్యల్ని పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

**శంషాబాద్‌లో బుల్లెట్ రైల్వేస్టేషన్**

దేశంలో ఏడు బుల్లెట్ ట్రైన్స్ మంజూరు చేస్తే మూడు మన రాష్ట్రానికే వచ్చాయనీ, బెంగళూరు– హైదరాబాద్, శంషాబాద్–పూణే, శంషాబాద్– అమరావతి–చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు మార్గం సుగమమైందని వివరించారు. దీనితో రంగారెడ్డి జిల్లాలో అద్భుతం జరగబోతోందన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు దగ్గర మెట్రో రైలు, బుల్లెట్ రైలు నిర్మాణం కోసం స్టేషన్లు నిర్మిస్తామని చెప్పారు. రాష్ట్రం శాంతి భద్రతలు బాగున్నాయంటే దానికి పోలీసులే కారణమన్నారు. మిగిలిన మావోయిస్టులు జన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు 820 మంది మావోయిస్టులు లొంగి పోయారని తెలిపారు. గణపతి అనారోగ్యంగా ఉన్నారని తమకు తెలిసిందనీ, వారు లొంగిపోతే ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. జూన్ 2న ఎఫ్‌టీడీసీ కార్యాలయం ప్రారంభం

ప్రస్తుత ఫ్యూచర్‌సిటీ ప్రాంతంలో కాలుష్యా న్ని ప్రేరేపించే ఫార్మాస్యూటికల్ కంపెనీలను ఏర్పాటు చేయడానికి గత పాలకులు ప్రయత్నాలు చేశారనీ, వాటిని కాదని తాము భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తున్నామన్నారు. జూన్ 2లోగా ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ప్రారం భిస్తామన్నారు.అనంతరం ఇక్కడి నుంచే సమీక్షలు నిర్వహించి పెట్టుబడులను ఆహ్వానిస్తామని తెలి పారు. ఫ్యూచర్‌సిటీ అభివృద్ధిలో భాగంగా నష్టపో తు న్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి పోలీస్ నిధులు : డీజీపీ శివధర్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ లొంగిపోయిన మావోయిస్టు లకు పునరావాసం కల్పించే విషయంలో టూరి జం, అటవీశాఖలతో కలిసి కొత్త వ్యూహాలు రచించి ముందుకు సాగుతున్నామని తెలిపారు. ముఖ్యం గా, తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను ఆనుకొని ఉన్న ఆరు జిల్లాలను ఇంకా సెక్యూరిటీ జోన్‌గానే ప్రభుత్వం చూడటానికి అనుమతించ డంతో ఆ నిధులను కూడా ఆదివాసీల అభివృద్ధి కోసం ఉపయోగిస్తున్నామని చెప్పారు.

## తెలంగాణ పోలీస్ సారథి

# సీవీ ఆనంద్

మొదటిపేజీ తరువాయి

పనిచేస్తున్న ఆనంద్‌ను బదిలీ చేసి, ఎంపిక ప్రక్రియ అనంతరం డీజీపీగా నియమించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. యూపీఎస్సీ మార్గదర్శకాల ప్రకారం ఎంపానెల్ కమిటీ సిఫారసుల ఆధారంగా ఈ నియామకం జరిగినట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామక్రిష్ణరావు వెల్లడించారు. కాగా ప్రస్తుత డీజీపీ బత్తుల శివధర్‌రెడ్డి ఈనెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. అదే రోజు లేదా మరుసటి రోజు (మే1న) రాష్ట్ర పోలీసు పగ్గాలను ఆనంద్ చేపట్టనున్నారని తెలిసింది. అదే సమయంలో మరికొందరు సీనియ ఐపీఎస్‌ల బదిలీలు కూడా జరిగే అవకాశం ఉందని సమాచారం.1968 జూన్ 5న హైదరాబాద్ పాతబస్తీలోని పేట్లబుర్జ్ ప్రభుత్వ ఆస్పత్రిలో జన్మించిన ఆనంద్, విద్యారంగంలోనే కాక క్రీడల్లోనూ ప్రతిభ కనబర్చారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, నిజాం కాలేజ్‌లో చదివిన ఆయన, ఉస్మానియా యూనివర్సిటీలో ఎకనామిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. యువకుడిగా హైదరాబాద్ అండర్–19 క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ఆయన, కెరీర్ ప్రారంభంలోనే మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో ధైర్యవంతమైన ఆపరేషన్లతో గుర్తింపు పొందారు. నిజామాబాద్ ఎస్పీగా పనిచేసిన సమయంలో నక్సలిజాన్ని అదుపులోకి తీసుకువచ్చినందుకు ప్రెసిడెంట్ గ్యాలెంట్రీ మెడల్ అందుకున్నారు.హైదరాబాద్ నగరంలో డీసీపీగా పనిచేసిన సమయంలో గణేశ్ నిమజ్జన నిర్వహణలో వినూత్న మార్పులు తీసుకువచ్చారు. ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా ఈ–చలాన్, డ్రంక్ డ్రైవింగ్ నియంత్రణ, ఆటోమేటిక్ సిగలింగ్ వంటి పద్ధతులను ప్రవేశపెట్టి ట్రాఫిక్ నిర్వహణలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. సైబరాబాద్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో మహిళల భద్రత కోసం 'షీ టీమ్స్', సీసీటీవీల విస్తరణ వంటి కీలక చర్యలు చేపట్టారు. యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) డీజీగా, సివిల్ సప్లైస్ కమిషనర్‌గా ఉన్నప్పుడు రేషన్ వ్యవస్థలో ఈ–పాస్ యంత్రాలు, జీపీఎస్ ట్రాకింగ్ అమలు చేసి పారదర్శకతను పెంచారు. కేంద్ర డిప్యూటేషన్‌లో సీఐఎస్ఎఫ్‌లో ఐజీగా పనిచేసి దేశవ్యాప్తంగా విమానాశ్రయ భద్రతను పర్యవేక్షించారు. అనంతరం హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టి నగరంలో శాంతి భద్రతలను సమర్థంగా నిర్వహించారు. నార్కోటిక్స్, సైబర్ క్రైమ్ నియంత్రణలో కీలక పాత్ర పోషించారు. 2025లో దుబాయ్‌లో జరిగిన వరల్డ్ పోలీస్ సమ్మిట్‌లో నార్కోటిక్స్ నియంత్రణలో ఉత్తమ ప్రతిభకు అంతర్జాతీయ అవార్డు అందుకున్నారు. ఇటీవల హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీగా పనిచేసిన ఆయన, ఇప్పుడు రాష్ట్ర అత్యున్నత పోలీస్ హోదా డీజీపీగా బాధ్యతలు చేపట్టనున్నారు. మొత్తంగా 35 ఏండ్ల సుదీర్ఘ సేవలో సాంకేతికత, పారదర్శకత, కఠిన పరిపాలనతో ముందుకు సాగే అధికారిగా సి.వి. ఆనంద్ పేరు పొందారు

# ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో సీజ్ చేసిన కర్ణాటక మద్యంను అమ్మిన డోన్ ఎక్సైజ్ సీఐ

## డోన్ ఎక్సైజ్ సీఐ వరలక్ష్మిని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలి..!

..సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగ నాయుడు డిమాండ్.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 28:**
నంద్యాల జిల్లా డోన్ సబ్ డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ సీఐ చేయగా విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మి డోన్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సీజ్ చేయబడిన కర్ణాటక మద్యం బాటిల్స్ 379 సోమనాథ్ అనే వ్యక్తి 26వ తేదీ రాత్రి సుమారు పదకొండు గంటల సమయంలో ఏపీ 26 ఎ సి 0972 కారులో అక్రమంగా తరలిస్తున్నటువంటి సందర్భంలో డోన్ పట్టణ పరిసర ప్రాంతాలలో చాకరేవు మిట్ట దగ్గర డోన్ పట్టణ పోలీసులు వాహనాలుతనిఖీ చేస్తుండగా అక్కడ పట్టుబడింది అందులో గల వ్యక్తిని విచారించగా డోన్ పట్టణ సీఐ వరలక్ష్మి స్వయంగా అమ్మడం జరిగిందని. పోలీసులకు తెలిపారు ఈ విషయాన్ని విచారణ చేసి డోన్ పోలీసులు వరలక్ష్మి మీద పట్టుబడిన సోమనాథ్ మీద క్రైమ్ సీసీ నెంబర్ 54 /2026 కేసు నమోదు చేశారని కావున ఇంత పెద్ద నేరానికి పాల్పడిన డోన్ ఎక్సైజ్ వరలక్ష్మి ని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు డిమాండ్ చేశారు. డోన్ పట్టణంలో నక్క




రామన్న భవన్ లో జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు కే. రాధాకృష్ణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.పులి శేఖర్. ఎం.పుల్లయ్య ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శికే.మనోహర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ సబ్ డివిజన్లో సిఐ వరలక్ష్మి వచ్చినటువంటి తర్వాత అనేక బెల్ట్ షాపు నిర్వహించి ఒక్కొక్క బెల్ట్ షాపు యజమానితో 50 వేల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని ఇలాంటి అవినీతి ఆరోపణలు ఉన్న సిఐ మీద ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇలాంటి నేరానికి పాల్పడ్డారని వారు ఆరోపణ చేశారు. స్టేషన్ హౌస్ సరిగా ఉండి అక్రమంగా కర్ణాటక నుంచి మద్యాన్ని సీజ్ చేసినటువంటి ప్రాపర్టీని ఇతరులకు అమ్మ ధైర్యం వచ్చింది అంటే దీని వెనక ఇంకా ఎవరెవరు హస్తముందో వాటి పైన కూడా ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారన్నారు. పట్టణంలో వైన్ షాపు దగ్గర వాటర్ ప్యాకెట్లు అమ్ముకునే వారి నుండి కూడా మామూలు వసూలు చేసే నీచ స్థాయికి సిఐ దిగజారడం సిగ్గుచేటు అని వారు విమర్శించారు. ఈ విషయంపై జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ రవికుమార్ కి ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ఈ సంఘటనలో నిష్పక్షపాతంగా వ్యవహరించినటువంటి. డోన్ డి.ఎస్.పి కి సిపిఐ తరపున అభినందనలు తెలిపినట్లు వారు తెలిపారు.

# కొత్తూరు సుబ్బరాయునికి "వెండి గంట" విరాళం..!

-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 28:**
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వెండి గంట విరాళంగా మంగళవారం భక్తులు సమర్పించారని ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. వెలుగోడు మండలానికి చెందిన పలస రాము వారి ధర్మపత్ని పలస ప్రత్యూష కుటుంబ సభ్యులు, వారికి స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 30 తులాలు సుమారు 72,000-/ వేలు విలువగల "వెండి గంటను" విరాళంగా సమర్పించారు, వారికి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి, శేష వస్త్రములతో ఘనంగా సన్మానించి ప్రసాదము వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణస్వామి, ఆలయ సిబ్బంది మరియు దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# రీ-సర్వే ప్రక్రియను పారదర్శకంగా.. పకడ్బందీగా పూర్తి చేయాలి.

..రీ సర్వే కి ముందు ప్రతి రైతుకు ముందస్తు నోటీసులు తప్పనిసరి ఇవ్వాలి.

..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు, ఏప్రిల్ 28ఆంధ్ర ప్రగతి :**
జిల్లాలో చేపట్టిన రీ-సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ప్రతి రైతుకు ముందస్తు నోటీసులు తప్పనిసరిగా అందజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తెలిపారు. మంగళవారం ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో జరుగుతున్న 5వ దశ రీ-సర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో సుమారు 10,542 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న రీ-సర్వే పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే ప్రక్రియలో పొలం సరిహద్దుల నిర్ధారణ, భూమి రికార్డుల సమీక్ష, రోవర్ సాంకేతిక విధానాల వినియోగం వంటి అంశాలను జాగ్రత్తగా అమలు చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా, సమయపాలన పాటిస్తూ రీ సర్వే పనులను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రీ-సర్వేలో భాగంగా రైతులకు ముందస్తు సమాచారం అందించడం అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి రైతుకు వ్యక్తిగతంగా నోటీసులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల సహకారం లేకుండా ఈ ప్రక్రియ విజయవంతం కాదని, కాబట్టి వారికి పూర్తి అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా ముందుకు సాగాలని తెలిపారు. అదే విధంగా, వేసవి కాలంలో భూములను ఖాళీగా ఉంచకుండా పీఎండీఎస్ పద్ధతిలో వివిధ రకాల పంటలను సాగు చేయడం ద్వారా భూమి సారవంతం పెరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో రీ-సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం ద్వారా భూ సంబంధిత వివాదాలు తగ్గిపోవడంతో పాటు రైతుల హక్కులు మరింత బలపడతాయని కలెక్టర్ తెలిపారు.
కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, జిల్లా సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మురళీకృష్ణ, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్, దేవాదాయ భూములను ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాలి.

..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు, ఏప్రిల్ 28:**
వక్ఫ్, దేవాదాయ భూములు ఆక్రమణలకు గురి కాకుండా రక్షించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.
మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వక్ఫ్ మరియు ఎండోమెంట్ భూముల పరిరక్షణ పై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వక్ఫ్, దేవాదాయ భూములలో అక్రమ కట్టడాలు లాంటివి జరగకుండా ఫెన్సింగ్ వేయించి, బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వక్ఫ్, దేవాదాయ భూముల సర్వే నెంబర్ ల వివరాలను జిల్లా రిజిస్ట్రార్కు, సబ్ రిజిస్ట్రార్లకు పంపించాలని తద్వారా వాటిని రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నిషేధిత జాబితాలో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులు లేకుండా వక్ఫ్ భూమిలో నిర్మాణాలు ఏమైనా చేపడితే ముందుగా వారికి నోటీస్ లు ఇచ్చి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. అదే విధంగా అటువంటి నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్ కట్






చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న వక్ఫ్ ఖాళీ స్థలాల్లో న్యాచురల్ ఫెన్సింగ్ వేయాలని, మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో వక్ఫ్, దేవాదాయ భూములపై దృష్టి సారించాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు.. భూములను రిజిస్ట్రేషన్ చేసే సమయంలో నియమ నిబంధనలు పాటించాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.. భవన నిర్మాణాలకు అనుమతుల విషయంలోనూ నియమ నిబంధనలను పాటించాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ లను ఆదేశించారు.
దేవాదాయ శాఖకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూములను కూడా వెబ్ ల్యాండ్లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సుమారు 22,000 ఎకరాలకు సంబంధించి రీకాన్సిలేషన్ ప్రక్రియ సాగుతోందన్నారు. ఇందులో ఇప్పటికే 12,000 ఎకరాల పని పూర్తయిందని, డబుల్ ఎంట్రీలు ఉన్న 3,500 ఎకరాలను తొలగించామని కలెక్టర్ పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.
సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, మైనార్టీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్, ఆన్లైన్ ద్వారా ఆర్డీవోలు,మునిసిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హత్య దారుణం.

..నిందితులను కఠినంగా శిక్షించాలి... విలేఖరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:**
నంద్యాల పట్టణంలోని తాలూకా పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న కాంప్లెక్స్ నందు ఉన్న జర్నలిస్ట్ కార్యాలయంలో జర్నలిస్టు నాయకుల సమావేశం నిర్వహించారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి దినపత్రిక జర్నలిస్ట్ జగన్ మోహన్ రెడ్డి హత్య దారుణమని సీనియర్ జర్నలిస్ట్ సీఎం నాగేంద్ర పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా వి కోట లో జరిగిన జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి హత్యను ఖండించిన జర్నలిస్ట్ సీఎం నాగేంద్ర మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులపై దాడులు పెరిగిపోతున్నాయని భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గుర్తుతెలియని దుండగులు సోమవారం వీ కోట లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేఖరి జగన్మోహన్ రెడ్డిని అత్యంత దారుణంగా హత్య చేయడం పాశవిక చర్య అని పేర్కొన్నారు. నిజాలను వెలికితీస్తే అవినీతి అక్రమ చర్యలకు వ్యతిరేక వార్తలు రాస్తే హత్యలు చేస్తారని ప్రశ్నించారు. గత కొద్దిరోజులుగా చిత్తూరు జిల్లాలో శ్రీగంధం మాఫియా పై జగన్మోహన్ రెడ్డి వార్తలు రాశారని ఇది జీర్ణించుకోలేని వ్యక్తులే ఏబీఎన్ ఆంధ్రజ్యోతి జర్నలిస్ట్ జగన్ మోహన్ రెడ్డిని హత్య చేశారని అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. ఈ విషయంలో ప్రభుత్వం లోతుగా దర్యాప్తు చేయాలని హత్యకు ప్రోత్సహించిన వారిని హత్య చేసిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని దుండగల చేతిలో ప్రాణాలు కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఇటువంటి దాడులు హత్యలతో నిజాల నోరు మూయించలేరని నిర్భయంగా వార్తలు రాసే విలేకరులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు హత్యలు ఆగడం లేదని ప్రత్యేకమైన రక్షణ చట్టంతో వీటికి అడ్డుకట్ట వేయాలని జర్నలిస్టు సీఎం నాగేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు సీఎం నాగేంద్ర, పిచ్చికే హనుమంతు, రామన్న, జక్కల సుధాకర్, రాము, పెద్దన్న, గిరి, కటారి కృష్ణ, నాగరాజు, వేణుగోపాల్ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి.

..అన్ని శాఖలు సమన్వయంతో రహదారి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

..జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.

**ఆంధ్ర ప్రగతి కర్నూలు, ఏప్రిల్, 28:**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించి, అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా రోడ్డు రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, సంబధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాల నివారణను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మిగనూరు మండలం రాళ్లదొడ్డి గ్రామంలో రోడ్డు విస్తరణ కు సంబంధించిన భూసేకరణ సమస్యలు పెండింగ్లో ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, వాటిని వారం రోజుల్లో పరిష్కరించేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతపురం దిశగా వెళ్లే ఎన్.హెచ్-44 రహదారిపై రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రోడ్డు భద్రతను మెరుగుపరచాలని పేర్కొన్నారు. రోడ్డు మరమ్మతుల సమయంలో ఆర్ & బి మరియు పైపులైన్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని, ప్రణాళికతో పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. నగర పరిధిలో ఆర్ & బి మరియు మున్సిపల్ శాఖలు కలిసి రోడ్లపై ఉన్న గుంతలను (పాట్ హోల్స్) గుర్తించి, మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్




రోడ్డు ఇరువైపుల పెరిగిన చెట్ల పొదలను తొలగించి, డ్రైవర్లకు స్పష్టమైన విజిబిలిటీ కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రమాదాలు జరుగు ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్లను వేయవలసిందిగా ఆదేశించారు.
కర్నూలు పట్టణంలోని ఆనంద్ టాకీస్ సమీపంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జ్కు చేపట్టనున్న మరమ్మత్తుల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు అలాగే, కిడ్స్ వరల్డ్ పార్క్ నుంచి కలెక్టరేట్ వరకు ఉన్న ప్రధాన రహదారిని విస్తరించి ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఇక పట్టణంలో ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్న అడ్డదిడ్డంగా ఉన్న తోపుడు బండ్ల దుకాణాలను క్రమబద్ధీకరించి, రహదారి సౌకర్యాన్ని మెరుగుపరచాలని స్పష్టం చేశారు. ఆర్డీవోలు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని తమ పరిధిలో ఉన్న రోడ్ బ్లాక్ స్పాట్లను గుర్తించి, పూర్తి వివరాలతో నివేదికలను సమర్పించాలని సూచించారు.
ట్రాన్స్కో సంబంధిత పనులు రోడ్డుపై చేసేటప్పుడు సంబంధిత ఎస్ఈ ల పర్మిషన్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ పర్మిషన్లు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూడ జాతీయ రహదారులపై సమగ్రంగా, నిరంతరంగా లైటింగ్ సదుపాయాలు కల్పించేందుకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రి వేళల్లో ప్రమాదాల నియంత్రణలో సరైన వెలుతురు అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా, జాతీయ రహదారులపై సంచరించే వాహనాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, ట్రాఫిక్ నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.
జిల్లాలో రోడ్డు భద్రతను మెరుగుపరచడానికి ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కచ్చితంగా అమలు చేసి, ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా డిటిసి శాంతకుమారి మాట్లాడుతూ జిల్లాలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు కాంపౌండ్ల రూపంలో రూ.52 లక్షల 30 వేలకుపైగా వసూళ్లు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా స్కూల్ బస్సుల ఫిట్నెస్ టెస్టులు నిర్వహిస్తూ, రాత్రి సమయంలో దీర్ఘదూర వాహనాల డ్రైవర్ల కోసం ఫేస్ వాష్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ చర్యలన్నీ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.
సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి,ఎస్ఈ పి ఆర్ ప్రభాకర్ రెడ్డి,ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డి టీ సీ శాంత కుమారి, ఆర్టీవో భరత్ చౌహాన్, డి ఎం అండ్ హెచ్ వో కామేశ్వరరావు , కర్నూలు మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేష్ , మున్సిపల్ ఎస్ ఈ రమణమూర్తి, ఎన్ టి ఆర్ హెల్త్ కోర్డినేటర్ భాస్కర్ రెడ్డి ,ఎన్ హెచ్ పిడి లు,ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు . వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కర్నూలు పత్తికొండ ఆదోని ఆర్డీవోలు పాల్గొన్నారు.

# పాప ప్రాణం నిలిపిన

## శాంతిరామ్ హాస్పిటల్ పీడియాట్రిక్ డాక్టర్లు..!

**..లక్షలు ఖర్చు అయ్యే వైద్యం ను ఉచితంగా చేసిన శాంతి రామ్ హాస్పిటల్ యాజమాన్యం.**

**..చిన్నారి ప్రాణం నిలిపిన డాక్టర్ లు ఆరోగ్య శ్రీ.**



చిన్నారి పాపకు మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యంగా తల్లిదండ్రుల చేతులకు అప్పజెప్పిన శాంతి రామ్ హాస్పిటల్ డాక్టర్లు




రెండు నెలలు శ్రమించి చిన్నారి ప్రాణం కాపాడిన శాంతి రామ్ హాస్పిటల్ డాక్టర్లు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:**
హైదరాబాద్ కు చెందిన అమర భాష మరియు నుస్రత్ దంపతులకు ప్రీ మెచ్యూర్ బేబీ (పాప) 7వ నెలలోనే పాప పుట్టింది. కేవలం 620 గ్రాముల బరువుతో అత్యంత క్రిటికల్ కండిషన్‌లో శాంతిరామ్ హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యారు. పాపకు తీవ్రమైన ఇన్ఫెక్షన్లు ( పొట్ట, మెదడు ) మరియు చాలా తక్కువ రక్తకణాల స్థాయి ( సుమారు 5000 ) ఉండటం వల్ల పరిస్థితి చాలా క్లిష్టంగా ఉండింది. శాంతిరామ్ హాస్పిటల్ లో డాక్టర్ మహేష్ రెడ్డి మరియు వారి టీం పర్యవేక్షణలో వెంటనే ట్రీట్మెంట్ ప్రారంభించి సుమారు రెండు నెలల పాటు ఎన్‌ఐసియు లో ప్రత్యేక శ్రద్ధతో చికిత్స అందించారు.
ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్యశ్రీ) పథకం ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పాపకు పూర్తి చికిత్స అందించి ప్రస్తుతం పాప బరువు 1500 గ్రాములకు చేరుకుని, ఈరోజు ( 28-04-2026 ) సంపూర్ణ ఆరోగ్యం తో డిశ్చార్జ్ అవుతోంది.
డిశ్చార్జ్‌కు ముందు కంటి, చెవి, మెదడు, గుండె వంటి అన్ని పరీక్షలు నిర్వహించగా, పాప ఆరోగ్యం సాధారణ స్థితిలో ఉందని నిర్ధారించారు.
ఇలాంటి కేసులకు కార్పొరేట్ హాస్పిటల్స్‌లో సాధారణంగా ₹50 నుండి 60 లక్షల వరకు ఖర్చు అవుతుండగా, శాంతిరామ్ హాస్పిటల్‌లో మాత్రం ఉచితంగా ఉత్తమ చికిత్స అందించారు.
డెడికేటెడ్ ఎన్ ఐ సి యు టీమ్ , అనుభవజ్ఞులైన పీడియాట్రిక్ డాక్టర్లు , 24/7 పర్యవేక్షణ తో ఒక్క బేబీకి ఒక నర్స్ (One`on`One care)
11 మంది నిపుణుల టీమ్ తో పూర్తి స్థాయి పురిటి మరియు చిన్నపిల్ల వైద్య సేవలు అందిస్తున్నారు.
పిల్లల ఆరోగ్యానికి ఉత్తమ సేవలు అందించడానికి శాంతిరామ్ హాస్పిటల్ ఎప్పుడూ సిద్ధంగా ఉందని ముఖ్యంగా పెదవారికి అండగా ఉంటుందని తెలిపిన శాంతి రామ్ హాస్పిటల్ యాజమాన్యం.

# జలధార జలహారతి కార్యక్రమం కింద ఉప కాలువ పునరుద్ధరణ పనులకు శ్రీకారం.


**కలెక్టర్ జి. రాజకుమారి ఆమోదంతో అబ్బిపురంలో కాలువ పునరుద్ధరణకు శ్రీకారం.**

**జలధారజలహారతి కింద సాగునీటి సదుపాయాలకు బలమైన అడుగు.**

**పూర్తయితే 94 ఎకరాలకు నీరుడ రైతుల పొలాలు పచ్చదనం వైపు.**



**ఆంధ్ర ప్రగతి మహానంది/ అబ్బిపురం ఏప్రిల్ 28:**
మహానంది మండలంలోని అబ్బిపురం గ్రామంలో "జలధార - జలహారతి" కార్యక్రమం కింద ఉప కాలువ పునరుద్ధరణ పనులు వారం రోజుల క్రితం ప్రారంభమయ్యాయి. సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ కాలువను పునరుద్ధరించాలనే రైతుల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఈ పనులకు పరిపాలనా అనుమతి మంజూరు చేశారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్, ఈ కాలువ పునరుద్ధరణ అత్యవసరమని భావించి వెంటనే చర్యలు తీసుకున్నారు. ఆమె ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి పనులను ప్రారంభించారు. ఈ చర్యలతో గ్రామ రైతుల్లో నమ్మకం పెరిగి, త్వరలోనే తమ పొలాలకు నీరు అందుతుందనే ఆశాభావం నెలకొంది. మందా రామకృష్ణ పొలం నుండి ఈర్ల సునిత పొలం వరకు సాగుతున్న ఈ పనులు రూ. 2,31,966 వ్యయంతో చేపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 730 మ్యాండేస్ ఉపాధి కల్పించబడుతోంది. పనులు పూర్తయిన తర్వాత తెలుగుగంగ కాలువ 9వ బ్లాక్ నుండి నీరు సాఫీగా ఈ కాలువలో ప్రవహించేలా చర్యలు చేపడుతున్నారు.



ఈ కాలువ ద్వారా ముందుగా బుక్కాపురం గ్రామంలోని బొల్లవానికుంటకు నీరు చేరి, అక్కడి నుండి నంద్యాల మండలం ఎ. కోడూరు గ్రామం వరకు సాగునీరు అందనుంది. సుమారు 5 ఎకరాల విస్తీర్ణం గల బొల్లవానికుంట కూడా నిండిపోవడం వల్ల పరిసర ప్రాంతాలకు అదనపు ప్రయోజనం కలుగనుంది. ఈ పనులు పూర్తయితే దాదాపు 32 మంది రైతులకు చెందిన 94 ఎకరాల భూమికి సాగునీరు అందుతుంది. ఇప్పటి వరకు వర్షాలపై ఆధారపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఇది గొప్ప ఊరటనివ్వనుంది. కాలువలో నీరు ప్రవహించడం ప్రారంభమైతే, రైతుల పొలాలు పచ్చగా కళకళలాడుతూ మంచి దిగుబడులు అందించనున్నాయి.
జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ముందుచూపు, సమయోచిత నిర్ణయం వల్ల ఈ పనులు ప్రారంభమవడం గ్రామాభివృద్ధికి కీలకంగా మారింది. "జలధార - జలహారతి" కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వనరులు మెరుగుపడుతూ రైతుల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయి.
అబ్బిపురం గ్రామానికి చెందిన రైతు బాలుస్వామి మాట్లాడుతూ, తమ గ్రామంలో చేపడుతున్న తెలుగు గంగ కాలువ పూడికతీత పనులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా 9వ బ్లాక్ పరిధిలో జరుగుతున్న ఈ పనుల వల్ల వర్షపు నీరు ఎలాంటి అడ్డంకులు లేకుండా సజావుగా కాలువ గుండా ప్రవహించి 'గొల్లవాని కుంట'లో చేరుతుందని ఆయన పేర్కొన్నారు. దీంతో సాగులో ఉన్న పంటలకు నీటి ముంపు ప్రమాదం తగ్గి, రైతులకు భద్రత కలుగుతోందని అన్నారు. అలాగే ఈ పనుల ద్వారా గ్రామంలోని కూలీలకు ఉపాధి అవకాశాలు కలగడం ఆనందకరమని, గత పది రోజులుగా పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. మొత్తంగా, ఈ పూడికతీత పనులు గ్రామ వ్యవసాయానికి రక్షణగా నిలిచేలా ఉండటమే కాకుండా, గ్రామ ప్రజలకు ఆర్థికంగా కూడా మేలు చేస్తున్నాయని పాలు స్వామి అభిప్రాయపడ్డారు.

# నంద్యాలలో రసాయన విపత్తు మాక్ డ్రిల్‌కు సన్నాహాలు.

**..ఏప్రిల్ 30న ఉడుమాలపురంలో ఆఫ్-సైట్ డ్రిల్ నిర్వహణ. -..జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విభాగాల సమన్వయం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 28:**
నంద్యాల జిల్లాలో రసాయన విపత్తులపై అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ నెల 30 వ తేదీన ఆఫ్-సైట్ మాక్ డ్రిల్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అమరావతి నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ మాక్ డ్రిల్ నంద్యాల పట్టణానికి సమీపంలోని ఉడుమాలపురం గ్రామంలో ఉన్న ఎస్.పి.వై. ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రాంగణంలో జరుగనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ, జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రసాయన విపత్తు మాక్ డ్రిల్లులలో భాగంగా ఈ కార్యక్రమం చేపడుతున్నారు.




ఈ మాక్ డ్రిల్‌లో భాగంగా పరిశ్రమలో ప్రమాదవశాత్తు ఇథనాల్ లీక్ అయి అగ్ని ప్రమాదం సంభవించినట్లుగా ఊహించి అత్యవసర చర్యలు చేపడతారు. అటువంటి పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ఫైర్, మెడికల్, ఫ్యాక్టరీలు, కాలుష్య నియంత్రణ, పోలీసు, రెవెన్యూ, రవాణా, రాష్ట్ర విపత్తు స్పందన దళం తదితర శాఖల అధికారులు సమన్వయంతో కార్యాచరణను ప్రదర్శిస్తారు. రసాయన విపత్తుల సమయంలో అధికారుల సంసిద్ధతను అంచనా వేయడం, పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు పాటించాల్సిన భద్రతా చర్యలపై



అవగాహన కల్పించడం ఈ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇది కేవలం అత్యవసర పరిస్థితులపై ముందస్తు సిద్ధత కోసం నిర్వహించే సాధన కార్యక్రమం మాత్రమేనని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# నంద్యాలలో మృతి చెందిన భవన కార్మికుడి కుటుంబానికి అండగా ఉంటాం.

**.. నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:**
నంద్యాల పట్టణంలోని 39వ వార్డు ఖైర్మల్ స్ట్రీట్ శిరీష హాస్పిటల్ ప్రక్క వీధిలో జరిగిన దుర్ఘటనపై తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ స్పందించారు. మంగళవారం ఉదయం పాత భవన మరమ్మత్తుల కొరకు భవన నిర్మాణ పనులు చేస్తుండగా ఇంటి స్లాబ్ చరియలు అకస్మాత్తుగా విరిగి పడటంతో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే ఎన్ ఎండి ఫిరోజ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన భవన కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 39వార్డు టీడీపీ ఇంచార్జ్ జాకీర్, వార్డు నాయకులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ద

# ఏపీలో పెట్రోల్ డీజిల్ సంక్షోభం..

## కృత్రిమ కొరత సృష్టిస్తున్న కూటమి నేతలు.?



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:**
దేశంలో ఎక్కడా లేనివిధంగా కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పెట్రోల్ డీజిల్ సంక్షోభం మొదలైంది ఇది కచ్చితంగా కూటమి నేతలు సృష్టిస్తున్న కృతిమ కొరత అని వైసిపి నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నేడు నంద్యాల పట్టణం డేనియల్ పురం నయారా పెట్రోల్ బంక్ వద్ద మాజీ శాసనసభ్యులు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ఎమ్మెల్సీ ఇసాక్ బాష, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పెట్రోల్ డీజిల్ సంక్షోభం ఉండడం కూటమి నాయకులు వేసిన స్కెచ్ అని వారే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ఆరోపించారు. గత కొద్దిరోజులుగా ఈ సమస్య మరింత తీవ్రమైందని అయినా కూటమి ప్రభుత్వంలో కనీసం చలనం కనిపించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో 4510 పెట్రోల్ బంకులు ఉండగా 70% వాటిలో నో స్టాక్ బోర్డులు పెట్టారని తెలిపారు. అక్క రాష్ట్రమైన తమిళనాడు కర్ణాటక తెలంగాణలలో ఎక్కడా పెట్రోల్ డీజిల్కు కొరతలేదని ఎటువంటి సరఫరాలో సంక్షోభం లేదని స్పష్టం చేశారు. పెట్రోల్ డీజిల్ కొరతపై వైఎస్ఆర్సిపి ఎంపీలు కేంద్ర మంత్రులను సంప్రదిస్తే సరఫరా లో ఎక్కడ లోటు లేదని పెట్రోల్ బంక్ లో నుంచి ఒక్క ఇండెంట్ కూడా పెండింగ్ లేకుండా సరఫరా చేస్తున్నామని చెప్పారని పేర్కొన్నారు. అయితే ఇక్కడ పెట్రోల్ డీజిల్ కొరత ఎందుకు ఏర్పడింది అందుకు కారణం ఎవరు అన్నది కూటమి ప్రభుత్వ నేతలు చేర్చాల్సి ఉందన్నారు. ఆయుధాలు రాష్ట్రాల ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతారు అన్న ప్రచారం జోరుగా సాగుతుందని దీనిని బట్టి డీలర్లు స్టాక్ ఉన్నా కూడా నో స్టాక్ బోర్డులను ఉంచుతున్నారని ఆరోపించారు. పెట్రోల్ డీజిల్ కొరత వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తుందని, ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ రత్నాబాబు చౌదరి, రాష్ట్ర మహిళ విభాగం సెక్రటరీ శశికల రెడ్డి,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్,అధికార ప్రతినిధి అనిల్అమృతరాజ్,మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారురవి కుమార్, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడుటివి రమణ , జిల్లా సెక్రటరీ లు దేవనగర్ భాషా, శివ నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్స్ ఆరిఫ్ నాయక్, కలాం భాష,చింపింగ్ బాసిద్, మునయ్య,మేష చంద్రశేఖర్, వైసీపీ నాయకులు కిరణ్ కుమార్, రహంతుల్లా, సాయిరాం రెడ్డి, శ్రీరాములు, శంకర్ నాయక్, దండే సుధాకర్, గోపాల్ రెడ్డి,జలీల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి లేక కూలీల ఆకలి కేకలు..!

**పీడీకి వినతిపత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక, రైతు సంఘం నాయకులు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:**
కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు అటకెక్కడంతో కూలీల పరిస్థితి దయనీయంగా మారింది. చింతలాయపల్లి, మదనంతపురం, ఎస్.చెన్నంపల్లి, రాఘవరాజుపల్లి గ్రామాల్లో సుమారు 400 మందికి పైగా కూలీలు పనులు లేక ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సమస్యపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు మంగళవారం జిల్లా పీడీ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి కాలం సగభాగం గడిచినా కొలిమిగుండ్ల మండలంలో ఉపాధి పనులు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గత రెండు నెలలుగా 'రేపు-మాపు' అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో పనులు మొదలుపెట్టిన దాఖలాలు లేవన్నారు. మే నెల ముగిస్తే వర్షాలు ప్రారంభమై వ్యవసాయ పనులు మొదలవుతాయని, అప్పుడు ఉపాధి పనులు నిలిచిపోతాయని కూలీలు ఆవేదన చెందుతున్నట్లు పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రతి కార్డుదారునికి 125 రోజుల పని దినాలు కల్పించాల్సి ఉండగా, అధికారుల ఉదాసీనత వల్ల కూలీల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయని వారు విమర్శించారు. మహిళా కూలీలు ఇతర పనులు లేక ఇళ్ల వద్దనే ఖాళీగా ఉంటున్నారని, తక్షణమే ఈ నాలుగు గ్రామాల్లో ఉపాధి పనులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పీడీకి అందజేసిన వినతి పత్రంలో, వారం రోజుల్లోగా పనులు ప్రారంభించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

EDITOR.PRINTED,PUBLISHED AND OWENED BY CHINNA MATHANGI SREENIVASULU AND PRINTED AT:JRD PUBLICATIONS, # 11-107, ABBAS NAGAR, DISTRICT- KURNOOL,ANDHRA PRADESH- 518002 AND PUBLUSHED FROM #24-100B, HARIJANAWADA, NANDYAL, ANDHRA PRADESH- 518501 RNI : APTEL/2023/89112, PHONE NO: 81211 33006, EMAIL ID : SREENIVAS.CM77@GMAIL.COM

# స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి ర్యాంకు కోసం..

## మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ ఏప్రిల్ 28:**
నంద్యాల పురపాలక సంఘం ప్రజారోగ్య విభాగం ప్రస్తుతం జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ 2025 26 లో భాగంగా మంగళవారం నాడు నంద్యాల మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని వార్డు సచివాలయాల శానిటరీ సెక్రటరీలు ఇన్స్పెక్టర్లు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లు కంప్యూటర్ ఆపరేటర్లు మేస్త్రీలు సమక్షంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ప్రస్తుతం జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్లో నంద్యాల పురపాలక సంఘం మెరుగైన ర్యాంకు సాధించుటకు గాను మొదటి ర్యాంకు సాధించుట లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఈ సమీక్ష సమావేశం నందు అన్ని వార్డులలో విజిబుల్ క్లీనెస్ డ్రైన్ క్లీనింగ్ బహిరంగ మలమూత్ర విసర్జన ప్లాస్టిక్ నియంత్రణ మొదలైన ప్రాధాన్యత అంశాల పైన మరియు ప్రజలకు అవగాహన కలిగించే వాల్ పెయింటింగ్స్ హోర్డింగ్స్ ను ప్రధాన రహదారులలో ఏర్పాటు చేయాలని కమిషనర్ సూచించి ఉన్నారు. మరియు పట్టణంలో అన్ని కళ్యాణ మండపాలు, ఫంక్షన్ హాల్స్ మరియు ఏదైనా శుభకార్యాలు నిర్వహించినపుడు పేపర్ ప్లేట్లు ప్లాస్టిక్ గ్లాసులు అనగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ కు స్వస్తి పలికి ప్రత్యామ్నాయంగా స్టీల్ ప్లేట్లు గ్లాసులు వాడవల్సిందిగా అన్ని కళ్యాణ మండపాలకు నోటీసులు జారీ చేయడమైనది. ముఖ్యంగా పట్టణ ప్రజలకు అవగాహన కలిగించుటకు పురపాలక సంఘ పారిశుద్ధ్య శాఖ సిబ్బంది మరియు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్లు అందరూ కలిసి 60 వేల రూపాయలను విరాళంగా సేకరించి, స్టీల్ బ్యాంక్ ఈ పురపాలక సంఘం నందు 500 స్టీల్ ప్లేట్లు 500 స్టీల్ గ్లాసులతో ఏర్పాటు చేసి ఏదైనా ఫంక్షన్ జరిగిన ఎడల వారికి అందజేసి ప్లాస్టిక్ నియంత్రణ పై తొలి అడుగు వేయడానికి ఈరోజు నంద్యాల పురపాలక సంఘం వారు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే కాక సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ప్రజలకు అవగాహన కలిగించాలని, ప్రస్తుతం జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించాలని కమిషనర్ సమావేశం నందు తెలియజేయడం జరిగినది. ముఖ్యంగా స్వచ్ఛ సర్వేక్షన్ 2025 26 కార్యక్రమానికి సంబంధించి ఇంటింటా చెత్త సేకరణ తడిపొడి వ్యర్థాల సేకరణ హోమ్ కంపోస్టింగ్ రూఫ్ గార్డెనింగ్ మొదలైన కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టాలని మునిసిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు.

# వ్యవసాయ శాఖ అనుమతి పొందిన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలి.

**... ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలు,దుకాణాలు తనిఖీ చేసిన వ్యవసాయ అధికారులు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:**
నంద్యాల పట్టణంలోని వివిధ ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలు,దుకాణాలు తనికి చేసినట్టు సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు గత 2 రోజులుగా అనగా 27.04.2026 , 28.04.2026 వ తేదీలలో కమిషనరేట్ వ్యవసాయ శాఖ నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు ,వ్యవసాయ అధికారి లక్ష్మి రెడ్డి , మండల వ్యవసాయ అధికారి నంద్యాల ప్రసాద రావు తో కలిసి మండలములో గల ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయడము జరిగినది.

ఈ కార్యక్రమములో బాగంగా ప్రత్తి విత్తన శుద్ధి కేంద్రాలలో తనిఖీలు నిర్వహించి రికార్డులను పత్తి నిల్వలను, ప్రాసెసింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమము లో బాగంగా విత్తన శుద్ధి కేంద్రాలలో హెచ్ టి టెస్ట్ నిర్వహించడం జరిగింది,ఇందులో హెచ్ టి నెగెటివ్ వచ్చినది. ప్రతి యొక్క విత్తన శుద్ధి కేంద్రం యొక్క యజమాని విత్తన శద్ధి కేంద్రానికి సంబంధించిన అన్ని రిజిస్టర్లు నిర్వహించాలని తెలియచేసారు.అలాగే మండలం యందలి పలు రిటైల్ దుకాణాల లో తనిఖీ నిర్వహించి దుకాణాలలో స్టాక్ రిజిస్టర్, రశీదులు పరిశీలించడం జరిగింది. అదేవిధంగా పలు ట్రాన్స్పోర్ట్ ఏజెన్సీస్ ని పరిశీలించి వివిధ ప్రాంతాల నుంచి విత్తన విక్రయాల గురించి ఆరా తీయడం జరిగింది.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కేవలము వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన కంపెనీల విత్తనాలు మాత్రమే విక్రాయించాలని అలాగే విత్తనాలు కొన్న రైతులకు రషీదులు ఇవ్వాలని, ప్రతీ రోజు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చెయ్యాలని అలాగే విత్తనాల నిల్వ మరియు ధరల పట్టికను నిర్వహించాలని సూచించడం జరిగింది. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే వారిపై విత్తన చట్టము 1966 మరియు విత్తన నియంత్రణ క్రమము 1983 ప్రకారము చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బోయ కౌశిక్ నాయుడి మరణం పై అధికారులు సమగ్ర విచారణచేపట్టాలి.

**..ఎంవీఆర్పీఎస్ నేతల డిమాండ్.**





**ఆంధ్ర ప్రగతి ఆలూరు ఏప్రిల్ 28:**
గతశుక్రవారం మధ్యాహ్నం సరదాగా 10 నుండి 15మంది మైనర్ పిల్లలు ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం గుడిమీరాళ్ల ఊరి బయట బావిలో ఈతకొట్టటానికి వెళ్లి మరణించిన కౌశిక్ నాయుడు 13 సంవత్సరాల బాబు యొక్క మృతి అనుమాన స్పదంగా కనపడుతుందని అక్కడ ఓ అబ్బాయితో గొడవ జరిగిందని ఆ గొడవలో చనిపోయారని కొందరు పిల్లలు చెప్పారని కానీ పిల్లల తల్లిదండ్రులు పిల్లలను మందలించి నిజాలు చెప్పకుండా చేస్తున్నారని గ్రామస్తుల ద్వారా తెలుస్తున్న దృశ్య దీనిపైన పోలీస్ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేస్తే నిజానిజాలు బయటికి వస్తాయని కానీ శవాన్ని శుక్రవారం పోస్టుమార్టం చేస్తే సోమవారం రాత్రికి కూడా అవయవాలు ల్యాబుకు పంపక పోవటం పలు అనుమానాలకు తావిస్తుందని ,ఇది మంచి సంప్రదాయం కాదని నిజాలను దాచాలని చూస్తే సహించేది లేదని ఎంవీఆర్పీఎస్ నేత తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంవీఆర్పీఎస్ నేత బోయపులికొండన్న స్థానిక నేతలతో గ్రామాన్ని సందర్శించి బావి పరిసరాలను పరిశీలించి బాధితులు,గ్రామస్తులతో అరా తీశారు ఆ సందర్భంలో ఓ అధికారి మాట్లాడిన విధానం గ్రామస్తుల ద్వారా తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు ఈత కొట్టడానికి పిల్లలు వెళితే చూసిన వారు సాక్ష్యం చెబుతారు అంటే లేదు పిల్లలు చెబితే చెల్లదు,పెద్దలు చెప్పాలని చెప్పటం ఎంతవరకు సబబు పిల్లలు చూస్తే,ఇళ్లదగ్గర ఉన్న పెద్దలు ఏవిదంగా చెబుతారు. కాబట్టి ఇవన్నీ అనుమానాలు రేకెత్తించే విదంగా ఉన్నందున ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చెయ్యాలని డిమాండ్ చేశారు వారితో పాటు ఎంవీఆర్పీఎస్ యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,రాష్ట్ర కార్యదర్సులు నాగరాజు,రాష్ట్ర నేత బాల రంగయ్య,జిల్లా నాయకులు,హనుమప్ప, నాయుడు,రంగనాయకులు,పరమేష్,శేఖర్,మల్లికార్జున్న తదితర గ్రామనాయకులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ సేవలు చిరస్మరణీయం.

**..సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**




**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 28:**
డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ వర్థంతి సందర్భంగా ఆమెచిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రపురం తాలుకా, మండపేట గ్రామంలో 1841 అక్టోబరు రెండోవారంలో సీతమ్మ జన్మించింది. ఈమె తండ్రి అనుపిండి భవానీశంకరం, తల్లి నరసమ్మ.
సీతమ్మ తండ్రిని గ్రామస్థులు 'బువ్వన్న' అనే ముద్దు పేరుతో పిలుస్తుండేవారు. చిన్ననాటి సీతమ్మకు తల్లి, తండ్రి గురువులై కథలు, గాథలు, పాటలు, పద్యాలు అన్నీ నేర్పారు. డొక్కా సీతమ్మ కుల, మతాలకు అతీతంగా ఎవరికైనా ఏ సమయంలోనైనా ఆహారం అందించిన మహనీయురాలు . దీంతో ఆమెకు నిరతన్నధాత్రి అనే బిరుదు వచ్చింది. మాతృమూర్తి, స్ఫూర్తి ప్రదాత, అన్నపూర్ణ డొక్కా సీతమ్మగారి 28-04-1909 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటు వారి అడుగుజాడల లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

# వన్ అండ్ ఓన్లీ చంద్రబాబు..!

## అసాధ్యాలను సుసాధ్యం చేసే 'ఆధునిక విశ్వకర్మ'.!

**..సమస్యలను అవకాశాలుగా మలిచిన ప్రపంచతంత్ర పుస్తకం. - ఫిట్‌నెస్ గురువు!**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 28:**
మనకు తెలిసిన పంచతంత్రం కథలో, దాహంతో ఉన్న కాకి తన తెలివితేటలతో గులకరాలను కుండలో వేసి, నీటిని పైకి తెప్పించుకుని తాగుతుంది. పట్టుదల, యుక్తి ఉంటే ఎలాంటి కష్టాన్నైనా అధిగమించవచ్చని ఆ కథ చెబుతుంది.
ఒక్కో పరిస్థితిలో.. ఒక్కో సమస్యలో.. చంద్రబాబు ఆలోచనలు, పట్టుదల, యుక్తి ప్రపంచ నాయకులకే ఒక 'ప్రపంచతంత్ర పుస్తకం' అవుతుంది. అందుకే అభిమానులు ఆయనను "వన్ అండ్ ఓన్లీ చంద్రబాబు" అని పిలుస్తారు. ఆయన బాటలో వచ్చిన సమస్యలు చాంతాడంత ఉన్నాయి, వాటిని అవకాశాలుగా మలచుకొన్న ఒక్కోటి దేశానికే దిక్సూచిగా మారాయి.
ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 'ల్యాండ్ పూలింగ్' ద్వారా అమరావతిని నిర్మిస్తున్నారు. నేడు, హార్డ్‌వేర్ దిగుమతి చేసుకునే దేశం నుంచి, క్వాంటం కంప్యూటర్ల తయారీ కేంద్రంగా అమరావతిని మారుస్తూ 'క్వాంటం వ్యాలీ'తో ప్రపంచాన్ని నివ్వెరపరుస్తున్నారు.
బిల్ గేట్స్‌నే ఆశ్చర్యపరిచిన ఐటీ దార్శనికుడు ఆయన. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా, సైబరాబాద్‌ను, జీనోమ్ వ్యాలీని సృష్టించారు. నోట్ల రద్దు సమయంలో 'పేటీఎం' పైలట్ ప్రాజెక్టుతో డిజిటల్ ఇండియాకు పునాది వేశారు.
వాటర్ షెడ్ బాడీలను, డ్రిప్ ఇరిగేషన్‌ను భారతదేశానికి పరిచయం చేసి రాయలసీమను ఉద్యానవన హబ్‌గా మార్చారు. నదుల అనుసంధానం, 50 టీఎంసీల నీటి నిల్వ, పోలవరం, హంద్రీ-నీవా ప్రాజెక్టుల ద్వారా ఆయన ఒక 'వాటర్ విజనరీ'గా నిలిచారు.
"ప్రజల వద్దకు పాలన", "శ్రమదానం", "జన్మభూమి" - ఈ కార్యక్రమాలు దేశంలోనే మొదటిసారిగా ఆయనే ప్రవేశపెట్టారు. వీటిని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నాయి.
మహిళలను డ్వాక్రా సంఘాలుగా మార్చి, వారిని నేడు కోట్లాది రూపాయల వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దారు. ఆ మోడల్ దేశమంతటా విస్తరించింది.
ఆయన ఒక అద్భుతమైన 'క్రిసిస్ మేనేజర్' హుద్‌హుద్ తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో కావచ్చు, లేదా కియా మోటార్స్,




గూగుల్, మిట్టల్ స్టీల్ వంటి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించడంలో కావచ్చు. ఆయన చూపిన ప్రతిభ అనితరసాధ్యం. రైతు బిడ్డలను ప్రపంచ స్థాయి ఐటీ ఉద్యోగులుగా మార్చిన ఘనత ఆయనకు మాత్రమే దక్కుతుంది.
అమరావతి నిర్మాణంలో ఎదురైన అడ్డంకులు, కుట్రలు.. ఆయన సంకల్పం ముందు తలవంచక తప్పలేదు. ఏనాడు విమర్శలకు కుంగిపోకుండా, తనపై వేసిన రాళ్లతోనే అభివృద్ధి సౌధాలను నిర్మించుకుంటూ వెళుతున్నారు. రాజకీయ ఎత్తుగడల్లోని గందరగోళం కంటే, ప్రజల కళ్లల్లో కనిపించే ఆశే ఆయనకు అతిపెద్ద ప్రేరణ.
ఒక వైపు సంప్రదాయాలను గౌరవిస్తూనే, మరోవైపు భవిష్యత్తు సాంకేతికతను ఒడిసి పట్టుకోవడంలో ఆయన చూపించే వేగం, నేటి తరానికి నిరంతర పాఠం. నిలకడైన లక్ష్యం, కఠినమైన క్రమశిక్షణ ఉంటే.. అసాధ్యాలను సైతం సుసాధ్యం చేయవచ్చని ఆయన నిరూపిస్తున్నారు. అందుకే, ఆయన కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదు.. ఒక 'నడుస్తున్న నిఘంటువు', ఆంధ్రా భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న 'నిరంతర కృషీవలుడు'.
76 ఏళ్ల వయసులో కూడా ఆయన అచంచలమైన ఫిట్‌నెస్, గంటల తరబడి అలసట లేకుండా చేసే సమీక్షలు, జెట్‌లాగ్స్‌ను సైతం జయించి పనిలో నిమగ్నమయ్యే ఆయన నిబద్ధత.. నిజంగానే యువతకు ఒక స్ఫూర్తిదాయకమైన ఫిట్‌నెస్ గురువు.